**ప్రకాశం జిల్లా** **తేది:20.03.2024**

**ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కల్పిస్తున్న ప్రకాశం జిల్లా పోలీసులు**

**ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తున్న ప్రకాశం జిల్లా పోలీసులు**

**త్వరలో జరగబోవు ఎన్నికల నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపియస్ గారి ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది గ్రామాలను సందర్శించి గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులను అధ్యయనం చేసి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ప్రతీ ఒక్కరు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలు, కాలనీలలో ఎన్నికల వేళ గొడవలు/అల్లరులు మరియు సమస్యలకు దూరంగా ఉండాలని, గ్రామాలలో అందరూ సోదరభావంతో మెలగాలని, సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేలా అందరు సహకరించాలని పోలీసులు కోరారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలియచేసారు.**







